నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్ గురువారం 14 ఆగస్టు,2025

## మిర్యాలగూడలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 13:-** దేశంలో నాటినుండి విద్యార్థుల పక్షాన పోరాడిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే కేవలం అది ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని మాజీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు రూపవతు విష్ణు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాల ఆవరణలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మాజీ ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు రూపవతు విష్ణు శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమేనే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలన్నారు. అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ధనుష్, సన్నీ, దర్శనం వినయ్, రాంబాబు, అమృత, ప్రణయ్, శోభన్, వినోద్, కుమార్, శేఖర్ బాబు, సుందర్, జగపతి, సన్నీ, శృతి, మమత, హరిణి పాల్గొన్నారు.



## ఉచిత పశు వైద్యశిబిరంలో 79 పశువులకు చికిత్స





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 13:-** పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావుబుధవారం ప్రారంభించారు. వైద్య శిబిరంలో 53 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు. 26 దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. కార్యక్రమంలో డిఎల్డిఎ ఈఓ డాక్టర్ రాజశేఖర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గామాదేవి, జానీ పాషా, ఎల్ఎస్ ఎ.రమ్య, నాగరాజు, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రలు ప్రభాకర్, సందీప్, నాగరాజు, హరికృష్ణ, శ్రీను, వెంకట్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు

## రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దు

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి






**పెన్పహాడ్ (ప్రతినిధి ఆగస్టు 13 (నవభూమి):** మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. చీదెళ్ల గ్రామంలోని ఎరువుల దుకాణం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు.ఎరువుల స్టాక్ మరియు బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేసారు. మండలంలో 225 మెట్రిక్ టన్నులు యూరియా సహకార సంఘంలో ప్రైవేట్ వ్యాపారులు దగ్గర ప్రస్తుతం అందుబాటులో ఉంది అని చెప్పారు. రైతులు ఎవరు యూరియా గురించి ఆందోళన చెందవద్దని చెప్పారు. ప్రతి ఒక్క రైతు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ కార్డుని తీసుకొని ఆన్లైన్ కొనుగోలు చేయాలని సూచించారు. డీలర్లు కూడా కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్లు స్లిప్ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున రైతులు యూరియాను తొందరపడి వేసుకోవద్దని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టక యూరియాని చల్లుకోవాలని చెప్పారు. అలాగే యూరియాను గుళికల రూపంలో తగ్గించి నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని దీనివలన దిగుబడి పెరగడమే కాకుండా మొక్కకు నేరుగా నత్రజని అందుతుందని తెలిపారు. పంట క్షేత్రాలను పరిశీలించారు.అధిక యూరియా వాడకం వలన భూమి నేల సారవంతాన్ని కోల్పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ రైతులు పాల్గొన్నారు. అలాగే పెన్పాడు క్లస్టర్ రైతు వేదికను సందర్శించారు. రైతు బీమా పథకమును అర్హులైన ప్రతి రైతు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణాధికారి వికాస్ రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 13:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా యాదాద్రి జిల్లా పూర్తిగా రెడ్ జోన్ లో ఉన్నందుకుప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ కమిషనర్ %స్త్ర%.సుధీర్ బాబు కోరారు.మండలంలోని జూలూరు గ్రామ శివారులో గల జూలూరు రుద్రవెల్లి మూసి వంతెన ఆయన బుధవారం అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగాస్థానిక అధికారులతో ఆయన వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో మూసి లోకట్ట ప్రాంతాల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు, వర్షాల నేపథ్యంలో పాడి రైతులు మూసి వంతనాలు దాటకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు శిజలావస్థలో ఉన్న ఇండ్లు నివాసం ఉండొద్దని వెంటనే వారిని ఆ ప్రాంతాల నుండి తరలించాలని అధికారులకు తెరిచిన మ్యాన్ హోల్స్ వెంటనే కరెంటు వినిపి స్తంభాల వద్ద కంచరను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం వాస్తు నష్టం రాకుండా అధికారులు ప్రజలంతా అప్రమత్తం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సిఐ రాములు, ట్రాఫిక్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా, కార్మిక, రైతాంగ

# వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి
- వామపక్షాల ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 13:-** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా కనకయ్య పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా విధించిన 25శాతం 50 శాతం సుంకాలను వ్యతిరేకించాలనీ, వ్యవసాయ మార్కెటింగ్పై జాతీయ విధాన చట్రం, కొత్త జాతీయ సహకార విధానాన్ని రద్దు చేయాలన్నారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర సీ2ం50శాతం ఫార్ములాపై నిర్ణయించాకానీ, కొనుగోలుకు హామీ ఇవ్వడానికి ఒక చట్టాన్ని రూపొందించాలన్నారు. రైతులకు సమగ్ర రుణ మాఫీ చట్టం చేయాలన్నారు. మైక్రోఫైనాన్స్ కంపెనీలు చేస్తున్న వేధింపులను ఆపాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిషేధించాలన్నారు. పెండింగ్లో ఉన్న విద్యుత్ బిల్లులను మాఫీ చేస్తూనే, గ్రామీణ ప్రాంతాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్రామీణ ప్రాంతాలకు రోజుకు 24 గంటల విద్యుత్ అందించాలన్నారు.2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, నెలకు రూ.10 వేలుగా అన్ని ప్రభుత్వ పెన్షన్లను చేయాలన్నారు. పెన్షన్ (వృద్ధాప్యం, వితంతువు, వికలాంగులు)ను ఒక చట్టం చేయడం ద్వారా ప్రాథమిక హక్కుగా చేయాలన్నారు. అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలిన్నారు. గిరిజనులు, ఇతర అటవీ నివాసుల నిర్వాసితులను ఆపాలన్నారు. అధిక వర్షం, నీటి ఎద్దడి కారణంగా ఖరీఫ్ పంటల నష్టాన్ని వెంటనే సర్వే చేసి రైతులకు సరైన పరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు ఎం.రవినాయక్, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, ఊర్మిల, వెంకట్ రెడ్డి, జిల్లంలా శ్రీనివాస్ రెడ్డి, వస్కుల సైదమ్మ, పి.కాశి, చిరుమల బిక్షం, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

### నేరేడుచర్ల,పాలకవీడు మండలాలలో వరద ప్రాంతాల్లో

# జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పర్యటన





**నేరేడుచర్ల ఆగస్టు13 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల భారీ వర్షాల కురుస్తునందున అధికారులు అందుబాటులో ఉంది ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం పాలకవీడు నేరేడుచర్ల మండలాలలో వరద ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రాఘవాపురం -మీగడం పాడు తండా మధ్యలో ఉన్న వేమూలూరు వాగు బ్రిడ్జి, నర్లెం గూడెం - గుండెబోయిన గూడెం మధ్య చెరువు అలుగును,జానపాడు -కల్మెట్ తండా మధ్యలో ఉన్న బ్రిడ్జిలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డుపై ఎక్కువ నీరు ప్రవహిస్తునందున వాహనదారులను బ్రిడ్జిపైకి వెళ్లకుండా పోలీస్, గ్రామ పంచాయతీ సిబ్బంది చూడాలని, మత్స్య కారులు చెపల వేటకి వెళ్లకుండా చూడాలని ఆదేశించారు నేరేడుచర్లలో వర్షాల నేపథ్యంలో జానపాడు రోడ్డు పై రాత్రి పూట ప్రయాణికులకి ఎలాంటి అపాయం జరగకుండా మున్సిపాల్టీ, పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని జానపాడు రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద వరద నీరు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా అవసరం ఉంటే రిలీఫ్ క్యాంపు లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అంతకుముందు నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఊర చెరువు అలుగును కలెక్టర్ పరిశీలించారు.తదుపరి గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఊర చెరువుకి వెళ్లే వాగు ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలని రాత్రి పూట బ్రిడ్జి దాటకుండా అప్రమత్తం చేయాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయం లో రిలీఫ్ క్యాంపు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కమలాకర్, ఎంపిడిఓ లక్ష్మి,అధికారులు సిబ్బంది తదితరులు నేరేడుచర్ల లో మున్సిపల్ కమిషనర్ ఆశోక్ రెడ్డి,తహసీల్దార్ సైదులు, కవిత,ఇరిగేషన్ డి ఈ హరి కిషోర్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

# భారతదేశ నుండి బహుళ జాతి కంపెనీలను తరిమికొడదాం




**నేరేడుచర్ల ఆగస్టు13 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించి నేటికు 83 సంవత్సరాల అయిన సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా, ఈరోజు నేరేడుచర్ల మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మరియు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ట్రంప్ మరియు మోడీ అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ, నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. భారతదే శం పై అమెరికన్ సామ్రాజ్యవాది ట్రంప్ విధించిన 50 శాతం సుంఖాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నేరేడుచర్ల హైవే పైన ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, భారతదేశంలో ట్రంపు విధించిన 50 శాతం సుంకాన్ని వెంటనే రద్దు చేయాలని, అమెరికా నుండి పాలు పాల ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకునే విధానాన్ని వెంటనే విరమించుకోవాలని, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఈరోజు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేశారు. భారతదేశ ఆంతరంగిక విషయాలలో ట్రంపు జోక్యం తగదని హెచ్చరించారు. ట్రంపు విధానాలపై మోడీ మౌనంగా ఉండడం దేశ భద్రతకు ప్రమాదమని హెచ్చరించారు. భారతదేశంలోని బహుళ జాతి కంపెనీలు వెళ్లిపోవాలి, రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా సి ప్లస్ టు 50 శాతం అదనంగా కల్పించి గిట్టుబాటు ధర కల్పించాలని, భారతదేశ ఆంతరంగిక విషయాలలో సామ్రాజ్యవాదుల జోఖ్యం నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వాసా కరుణాకర్, ఏఐపీకేఎంఎస్ నాయకులు అంబటి బిక్షం, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షులు చంద్రబోయిన లక్ష్మి, కార్యదర్శి వేమనూరు పావని, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, కోశాధికారి సిరికొండ శ్యామల, టియుసిఐ జిల్లా నాయకులు ఎస్కే రజాక్, ఉబ్బపల్లి సైదులు, ఆటో యూనియన్ నాయకులు ఆనంద్ పి ఓ డబ్ల్యు మండల అధ్యక్షురాలు మరియమ్మ, టౌన్ అధ్యక్షురాలు మల్లేశ్వరి మాలాంబి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు


### నిజమైన లబ్ధిదారులకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు

# కాంగ్రెస్ జెండా మోసిన వారికే..

**చిన్నంబావి ఆగష్టు 13 నవభూమి :**ఇటీవల మంజూరు ఐన ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ది దారుకు కాకుండగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇచ్చారనే వాదనను విన్న మండల బిజెపి పార్టీ అమ్మాయిపల్లి గ్రామం సందర్శించి వాస్తవాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు, దీనిలో భాగంగా అమ్మాయిపల్లి ఎస్ సి కాలనీ ని సందర్శించి పూరిగుడిసెల్లో ఉంటున్న వారికి ఇల్లు వచ్చాయా లేదా అని తెలుసుకుని నివేరా పోయారు చాలా మంది పూరి గుడిసెల్లో, రేపో మాపో వర్షానికి కూలిపోయే కొట్టాలలో ఉండేవారిని చూసి వారి మొర విన్నారు, బలం వున్నవారికే, కాంగ్రెస్ లో తిరిగే వారికే ఇండ్లు ఇచ్చారని గ్రామస్తులు తెలియ చేశారు.ఇండ్లు రాని అసలైన లబ్దిదారులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని, అసలైన లబ్ది దారులకు ఇండ్లు కేటాయించి వీరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని చిన్నమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసలైన లబ్ది దారులకు కాకుండగా మెరుగైన కుటుంబాలకు, కాంగ్రెస్ లో తిరిగిన వాళ్ళకే ఇండ్లు కేటాయించడం దారుణమని, ఇది హేయ మైన, చట్ట విరుద్ధమైన పని అని, అసలైన లబ్ది దారులను గుర్తించి వారికి పక్కా గృహం ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వ పరంగా లబ్ది చేకూర్చి ప్రభుత్వం పేదలకొరకే ఉన్నదన్న విషయాన్ని జనాలకు తెలిసేలా చేయాలని, ఇలా కాకుండా ఇష్టం వచ్చినట్టు కాంగ్రెస్ వాదులకే దోచి పెడతాం అంటే ఊరుకోమని, అసలైన లబ్ది దారులతో గ్రామ కార్యాలయాన్ని, ఎంపీడీఓ ఆఫీస్ ను అవసరం ఐతే మంత్రి క్యాంపు ఆఫీస్ ను ముట్టడిస్తామని గ్రామస్తులు, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కురువ చిన్నమల్లయ్య,బిజెపి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, బిజెపి నాయకులు ఉగ్ర నరసింహ, వెంకటస్వామి,జింకల కిరణ్ కుమార్, బిజెపి అమ్మాయిపల్లి గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు కోళ్ళ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా కుక్క అరుణ్ కుమార్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 13:**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రం లోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడిగా కుక్క అరుణ్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు పెద్దల సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఒక్క బాల నరసింహ, కమిటీ సభ్యులు నల్ల లింగస్వామి, కుక్క శివకుమార్, పెద్దల నవీన్, వంశీ, మహేందర్, సంపత్, శివకుమార్ ,పృథ్వి, పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రూరల్ పోలీసుల విజ్ఞప్తి




**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 13:-** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని ఆయన ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంబాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం లావుడితాండ, రామన్నపేట వాగు, తడకమళ్ళ గ్రామ శివారులోని పిల్లవాడు వరద ఉధృతం వల్ల ఒక లేదా రెండు అడుగుల ఎత్తు ప్రవహిస్తున్నందున అటువైపు ఎవరు నడవకుండా మోటార్ సైకిల్ పైన వెళ్లే వాహనదారులు ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 13:-** రాష్ట్ర వ్యాప్తంగా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో మూడు రోజుల పాటు భారీ వర్ష సూచనలు వాతావరణ శాఖ చేసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఛాంబర్ లో ఎంపిడిఓలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా నది, మూసి నది, తుంగపాడు బంధం, వాగుల వెంట ఉన్న గ్రామ ప్రజలు నదుల, వాగుల వద్దకు వెళ్ల వద్దన్నారు. భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు అనవసరంగా బయటకు వెళ్ళవద్దని ఆయన కోరారు. వాగులు, నదులు దాటే ప్రయత్నం చేయ వద్దని సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీఓలు ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నదులు, వాగులకు వెళ్లే దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. డివిజన్ లోని ఏదైనా గ్రామంలో విపత్కర పరిస్థితులు ఏర్పడితే, ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రజలు డివిజన్ లోని కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 086892 95001కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ సురేష్ కుమార్, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, ఎం. రమేష్ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆశయం దిశగా ప్రజా పాలన

### అర్హులకు అండగా ప్రభుత్వం : ప్రవీణ్ జె టోనీ



**సిరిసిల్ల ఆగస్టు 13 నవభూమి బ్యూరో:**తంగళ్ళపల్లి మండలం నేరెల్ల గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు కు భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రవీణ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో నిజమైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారికి అండగా ఉంటున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కు ప్రభుత్వం ఇసుక ఉచితముగా ఇవ్వడం జరుగుతుంది. లబ్ధిదారులు వినియోగించాల్సిందిగా కోరుతున్నాము ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేసి తీరుతామని తెలియజేయడం జరిగింది. లబ్ధిదారులు కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నర్సింగం గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాసరెడ్డి, మునిగల రాజు,గుగ్గిళ్ళ భరత్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోలశంకర్ ,ఆనందం, ఎల్లయ్య శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## సాగులో ఉన్న పట్టా లేని రైతులకు..

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 13:** ఖబ్జాలో ఉండి పట్టా లేకుండా సాగు చేస్తూ పట్టా కోసం కాళ్లరిగేలా తిరిగిన రైతుల ఇరవైయ్యేళ్ళ కల సాకారం చేసిన సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ను బుధవారం సంబరంగా సన్మానించిన కల్లేపల్లి గ్రామ రైతులు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ శివారులోని సర్వే నెం.148 ప్రభుత్వ భూమిలో గత 20 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ పాసుబుక్ కలిగి ఉన్న కొన్ని సంవత్సరాల క్రితం ఎల్ఆర్ యుపి సమయంలో అట్టి సర్వే నెంబర్ లోని భూమి మొత్తం 900 ఎకరాలు ఫారెస్ట్ భూమి అని తప్పుగా నమోదు చేసి వారి పాసుబుక్లను పార్ట్ బిలో ఉంచారు.

పట్టాదారులందరు మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌ను కలిసి వారి సమస్యను తెలియజేయగా సబ్-కలెక్టర్ దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామం శివారులోని సర్వే నెం.148 నందు సర్వే చేయించి ఫారెస్ట్ భూమి హద్దులు గుర్తించి మిగిలిన ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి మిగతా భూమిలో ఖబ్జా, పట్టా హక్కు కలిగి ఉన్న వారందిరికి తిరిగి పాస్బుక్లను ఇప్పించారు.భూమి హక్కు పొందిన రైతులందరు బుధవారం సబ్-కలెక్టరేట్‌లో వారు కలిసి సన్మానించి సబ్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సమస్య వల్ల ఆఫీసుల చుట్టు తిరగామని, సబ్-కలెక్టర్ చొరవ వల్లనే సమస్య పరిష్కారం జరిగి, తిరిగి వారు భూమి హక్కు పొందామన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అందజేత



**పాపన్నపేట:ఆగష్టు13:నవభూమి:** పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో బుధవారం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న ఎనిమిది మంది బాధితులకు వాటిని తిరిగి అప్పగించారు. సెంట్రల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) ద్వారా రికవరీ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న వారు పోలీస్ స్టేషన్ లు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



**పాపన్నపేట ఆగష్టు13:నవభూమి:** యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. “నాషా ముక్త్ భారత్ అభియాన్”లో భాగంగా జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం మత్తుపదార్థాల నిర్మూలనపై పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు కనిపిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు సంతోష్, పోలీసు సిబ్బంది బస్వరాజు, ప్రవీణ్ కుమార్, తదితరులున్నారు.

## బోధన ఉపకరణాలు ఉపాధ్యాయులు వినియోగించాలి: చేగుంట ఎంఈఓ నీరజ





**చేగుంట 13/08/25 నవభూమి:** చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(%టూవీ%) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మండల ఎంఈఓ నీరజ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని, జిల్లా స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లారెడ్డి, అమర్ శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు

## మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, ఆగస్టు 13 నవభూమి న్యూస్:**మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ తొగరి తిరుపతి అలాగే కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి అర్కాల సతీష్ అన్నారు. ఈ మేరకు కన్నాల రైల్వే గేట్ వద్ద నిత్యం ప్రజలకు ఇబ్బందికరంగా మారడంతో శ్రీధర్ బాబు చొరవతో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ కొరకు 86 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. దీంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చిత్రపటాలకు పాలభిషేకం కన్నాల గేటు వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తొగరి తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసేది శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల సతీష్ పాలకుర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ సింగ్ గ్రామ కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ మాల మహానాడు పాలకుర్తి మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలువ తిరుపతి, గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బాల్య నాయక్, తిరుమల హరీ, శ్రీనివాస్, అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్ మహమ్మారిని నిర్మూలిద్దాం

◆ భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం : జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపీఎస్



**సిరిసిల్ల ఆగస్టు 13 నవభూమి బ్యూరో:** జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటుగా విద్యాసంస్థలలో మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం.మాధకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నాషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లాలో విద్యాసంస్థల్లో మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో కలసి పాల్గొన్న జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...”నేను మాధకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఎవ్వరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందిస్తానని, డ్రగ్స్ రహిత సమాజాన్ని లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేపించడం జరిగిందన్నారు.డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.జిల్లాలో అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.లిజిల్లాలో ఈసంవత్సరం 40 కేసులల్లో 98 మందిని అరెస్ట్ చేసిన 3.700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ,సి.ఐ లు నటేష్,రవి,ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి,ఎస్.ఐ లు శ్రీకాంత్, ప్రేమనందం, జునైద్, శ్రవణ్, శ్రీనివాస్, రమేష్,పోలీస్ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అవయవ దానం - మానవత్వానికి చిరస్థాయి బహుమతి-

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్




**రామగిరి, ఆగస్టు 13 నవభూమి న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో అవయవదాన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మరియు క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి అవయవ దాన అంగీకార పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ సెంటినరీకాలనీ ఇంచార్జ్ నూక రమేష్ కు బుధవారం అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ మన జీవితంలో ఆరోగ్యం అన్నది అమూల్యం.కానీ కొంతమంది వ్యక్తులు అనారోగ్యం, ప్రమాదాలు, లేదా జన్మతః సమస్యల వలన తమ శరీరంలోని కొన్ని అవయవాలను కోల్పోతారు. అలాంటి వారికి అవయవ మార్పిడి ఒక కొత్త జీవితాన్ని ఇచ్చే అవకాశం ఉంటుంది.కానీ, ఈ మార్పిడి కోసం దాతల అవసరం ఉంటుంది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 8 మంది నుండి కండ్లు సేకరించి 16మంది అంధులకు చూపును అందించడం జరిగింది.వారి కుటుంబసభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము.మనం మరణానంతరం మన అవయవాలను దానం చేస్తే, మనం ఒకరి జీవితాన్ని కాపాడినట్లే కాకుండా, వారి కుటుంబానికి కూడా కొత్త ఆశను ఇస్తాం.అవయవ దానం అనేది మానవత్వానికి ఉన్న గొప్ప బహుమతి. ఒక మనిషి మరణించిన తరువాత కూడా గుండె, కాలేయం, కిడ్నీలు, కంటి కార్నియా, ఊపిరితిత్తులు వంటి అవయవాలను దానం చేసి, పలువురికి కొత్త జీవం అందించవచ్చు. కానీమన దేశంలో అవగాహన లోపం, అపోహలు, మరియు భయాల వల్ల అవయవ దానం శాతం తక్కువగా ఉంది. కాబట్టి మనం కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలో అవగాహన పెంచి, ఈ పుణ్యకార్యంలో అందరినీ చేర్చాలి.మనము దానం చేయగలిగేది కేవలం అవయవాలు మాత్రమే కాదు మన ప్రేమ, మన కరుణ, మన మానవత్వం. కానీ, అవయవ దానం ద్వారా మనం భౌతికంగా కూడా ఎవరికో కొత్త జీవం ఇస్తాం.చివరిగా, మనమంతా “మరణానంతరం అవయవదాతలుగా నమోదు కావడం” ద్వారా ఈ ప్రపంచానికి మనం ఉన్నప్పుడు మాత్రమే కాదు, లేని తర్వాత కూడా ఉపయోగపడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మారుతి యాదవ్,పాస్ట్ ప్రెసిడెంట్ మొల్మూరి శ్రీనివాస్,డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, సదాశయ ఫౌండేషన్ కొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో రానున్న మూడు రోజులు

# భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం



**వీపనగండ్ల ఆగస్టు 14 నవభూమి:**రానున్న మూడు రోజులలో వనపర్తి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జిల్లా అధికారులు, మండల అధికారులు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాతావరణ మార్పు అప్రమత్తయ పై దిశా నిర్దేశం చేశారు.వనపర్తి జిల్లా ఇప్పటివరకు ఎల్లో జోన్లో ఉండగా ప్రస్తుతం రెడ్ జోన్ లోకి వచ్చేసినట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని తెలిపారు.జిల్లాలో వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు పకడ్బందీగా చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.మండల స్థాయి అధికారులు వెంటనే మండల అధికారులతో అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆయా మండలాల్లో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, పునరావాస కేంద్రాలను గుర్తించి నివేదికను కలెక్టరేట్ కు సమర్పించాల్సిందిగా ఆదేశించారు.విపత్కర పరిస్థితిలో ఈ బాధ్యత నాది కాదని ఏ ఒక్క అధికారి తప్పించుకోవడానికి వీలులేదని ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేసే విధంగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ మూడు రోజులు వరకు మండల అధికారులు జిల్లా అధికారులకు ఎలాంటి సెలవులు లేవని అందరూ తమ తమ హెడ్ క్వార్టర్ లో ఉండాల్సిందేనని ఆదేశించారు. ముఖ్యంగా తహసిల్దార్లు, స్టేషన్ హౌజ్ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు తమ మండల కేంద్రంలో ఉంటూ పరిస్థితులను గమనిస్తూ ఏ చిన్న విపత్తు వచ్చిన వెంటనే వెళ్ళి పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. శిథిలావస్తలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న కుటుంబ సభ్యులను ఇతర సురక్షిత ఇళ్లకు గానీ, పునరావాస కేంద్రాలకు గానీ తరలించాలని ఆదేశించారు.గోడలు, దిమ్మెలు కూలి ప్రాణాలు కోల్పోవడం లేదా రోడ్డు మీద ప్రవహిస్తున్న నీటిని దాటుకుంటూ కొట్టుకుపోవడం వంటి సంఘటనలు వనపర్తి జిల్లాలో జరగకుండా అత్యంత అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా నిర్దేశించాలని అదే విధంగా పశు వుల కాపర్లు పశువులను లోతట్టు ప్రాంతాలకు మేపడానికి వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో విద్యుత్ స్తంభాలు పడి లేదా వైర్లు తెగి మనుషులు, పశు వులు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్తితి రావద్దని, విద్యుత్ అధికారులు ఈ మూడు రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. విద్యుత్ సిబ్బంది వాహనాలతో సిద్ధంగా ఉండాలని, ఎక్కడైనా స్తంభాలు విరగడం, లేదా వైర్లు తెగటం వంటి సమస్యలు వస్తె వెంటనే విద్యుత్ లైన్ ఆపేసి సంఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతులు చేసే విధంగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.విపత్తును ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు వర్షాల వల్ల ఏర్పడే విపత్తును ఎప్పటికీ ఎప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు కలెక్టరేట్ లో 24 గంటల కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబరు 08545-220351/233525 లో 24/7 రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ వంటి శాఖ సిబ్బంది ఉంటారని ఎక్కడైనా ఏదైనా విపత్కర పరిస్థితి తలెత్తితే వెంటనే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ,,, రానున్న మూడు రోజులు విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీస్ సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వాగులు వంకలు రోడ్డు పై నుంచి పారుతుంటే అట్టి విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకునే విధంగా పోలీస్ అధికారులు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక యువత సిద్ధంగా ఉండి సమన్వయంతో పరిష్కరించే విధంగా ఉండాలని ఆదేశించారు.సరళాసాగర్ డ్యాం ఆటోమేటిక్ గా సైఫాన్ అయి నీరు పారుతుందని అలాంటి స్థలాల్లో ముందుగానే పోలీస్, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలు రోడ్డు దాటకుండా బారికేడింగ్ చేయడం, సిబ్బందిని అక్కడే పెట్టడం, సూచిక బోర్డు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ ను పంపించి శిథిలావస్తలో ఉన్న ఇళ్లను గుర్తించడం, వాగులు, వంకల ప్రవాహం పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వడం వంటి ముందు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, అందరూ జిల్లా అధికారులు, మండల అధికారులు, ఎస్.హెచ్. ఒ లు ఇతర సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## అడ్వకేట్ కాకపోయినా అడ్వకేట్ అంటూ అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**సిరిసిల్ల ఆగస్టు 13 నవభూమి బ్యూరో :** ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ.... నిందితుడు ఏనుగు ఫణిందర్ అడ్వకేట్ అంటూ అమాయక ప్రజలతో నమ్మిస్తూ వారి కేసులను పరిష్కరిస్తానంటూ వారి నుండి డబ్బులు తీసుకుని మోసాలకు పాల్పడుతున్నాడని అదేవిధంగా మచ్చ నారాయణ అనునతడి కొడుకు కు విడాకులు ఇప్పిస్తానని చెప్పి అతనితో మాట్లాడి అతడి యొక్క మరియు అతని కొడుకు యొక్క సంతకాలను ఖాళీ బాండు పేపర్లపై తీసుకొని అట్టి బాండ్ పేపర్లపై వారి ఇల్లు బొల్లి మార్కండేయ మరియు బొల్లి బాలకృష్ణ లకు అమ్మినట్లు నకిలీ పత్రాలు సృష్టించడని అతనిని బెదిరించి అతని వద్ద నుండి 11 లక్షల అరవై వేల రూపాయలు తీసుకోగా మచ్చ నారాయణ కేసు పెట్టగా పనింద్ర పై కేసు కాగా ఏనుగు ఫణిందర్ మరియు బుల్లి మార్కండేయ జైలుకు వెళ్ళగా మార్కండేయ యొక్క కొడుకు బాలకృష్ణను కూడా పోలీసు వారు అరెస్టు చేసి జైలుకు పంపిస్తారాణి తనకు హైకోర్టు అడ్వకేట్లు తెలుసునని కోర్టు నుండి బెల్ ఇప్పిస్తానని చెప్పి జైలు నుంచి వచ్చిన తర్వాత ఏనుగు పనిందర్ బొల్లి మార్కండేయ వద్ద 54 వేల రూపాయల నగదు, బొల్లి బాలకృష్ణ వద్ద 57 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా తీసుకొని మొత్తం ఒక లక్ష 11 వేల రూపాయలు తీసుకొని బెయిల్ ఇప్పించకుండా మోసం చేయగా బొల్లి మార్కండేయ ఫిర్యాదు మేరకు ఫణిందర్ పై కేసు నమోదు చేసి రిమాండు కి పంపించనైనదని తెలిపారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించిన పోలీసు బృందం

### కాలేజీ ప్రిన్సిపాల్ శివ గౌడ్




**వీపనగండ్ల ఆగస్టు 14 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి .శివ గౌడ్, పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తో పాటు పోలీసు బృందం పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ మరియు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ డైరెక్టర్ ఆదేశానుసారం నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే సైబర్ క్రైమ్ కు సంబంధించిన మరి ఎన్నో విషయాలను హెడ్ కానిస్టేబుల్ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ బి .లక్ష్మీనారాయణ, స్టూడెంట్ కౌన్సిలర్ కల్పన, అధ్యాపక ,అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


## సేవగల్ ఫౌండేషన్ హైటెక్ కంపెనీ సహకారంతో మహిళా రైతులకు అవగాహన సదస్సు



**చేగుంట ఆగస్టు 14 నవభూమి:** సెహగల్ ఫౌండేషన్ మరియు హైటెక్ కంపెనీ వారి సహకారం తో చేగుంట మండలంలో దత్తత్తు తీసుకున్న ఇబ్రహీంపూర్ గ్రామానికి, సెహగల్ ఫౌండేషన్ %జజుూ% అంజలి మాకీజా, శృతి సింగ్ చీఫ్ అకౌంట్స్, ప్రోగ్రాం లీడ్ నీరజ కుమార్, అస్టెటంట్ ప్రోగ్రాం లీడ్ అవినాష్ , హైటెక్ ప్రాజెక్ట్ మహిళ రైతు సంఘ సభ్యులు తో నిర్వహిస్తున్న %ణూ=% మరియు,లైన్ సౌయింగ్ వలన ప్రస్తుతం నేర్చుకున్న వ్యవసాయం విధానాలను మహిళా రైతులను లాభం నష్టాలను అడిగితెలుసుకున్నారు డ్రమ్సీడర్ మరియు లైన్సొయింగ్ పంట పొలంను సందర్షణ చేయడంజరిగింది,ఈకార్యక్రమం ను నిర్వహించిన వారు ఫీల్డ్‌అసిస్టెంట్ విజయ్,శ్రవణ్,బాబు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్

**చేగుంట ఆగస్టు 14 నవభూమి:** గజ్వేల్ ఫంక్షన్ హాల్లో జరిగిన మాదాసు శ్రీనివాస్ గౌడ్ కుమారుని వివాహనికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లిచేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ..లి శంకర్ గౌడ్,తీగల శశి కాంత్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,అమర్నాథ్, జనార్ధన్ గౌడ్,నర్సింలు,సతీష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి



**చేవెళ్ల, ఆగస్టు 13 నవభూమి :** భారత కమ్యూనిస్టు పార్టీ వార్షికోత్సవాల సందర్భంగా జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి కే రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం శంకర్పల్లి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి పి సుధీర్ అధ్యక్షతన రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే.రామస్వామి హాజరై, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజులతో కలిసి వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వేడుకలను పురస్కరించుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలు మేడ్చల్ జిల్లా షాపూర్ నగర్ లో ఈనెల 19 నుంచి 22 వరకు జరుగుతాయని వారు తెలిపారు. ఈ మాసభలో గత మూడు సంవత్సరాలు చేసిన కార్యక్రమాల సమీక్ష , రాబోయే మూడు సంవత్సరాల కాలంలో చేసే పార్టీ బలోపేతం కోసం ప్రణాళికలను గ్రామాలలో ప్రజాసంఘాలలు పార్టీ బలోపేతం వంటి పలు కీలక తీర్మానాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు, కార్మికులు, కర్శకులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, జంగయ్య, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం



**జనగామ నవభూమి ప్రతినిధి:** పలు వివాహ శుభాకార్యలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.
స్టేషన్ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్లో జరిగిన ఘనపూర్ పట్టణం చాగల్ గ్రామానికి చెందిన కీ.శే.,, చేపూరి నాగేశ్వర్ రావు కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ ఉనికిచర్ల గ్రామానికి చెందిన పెద్ది సుధాకర్ రెడ్డికుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మడికొండలోనిసత్యసాయి కన్వెన్షన్లో జరిగిన జనగామ జిల్లా డిడబ్ల్యూవో వంగూరు.ఫ్లోరెన్స్ పరిమళ కుమార్తె వివాహవేడుకకు హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే కడియం.శ్రీహరి ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్







**కాటారం, ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బుధవారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వివరాల్లోకి వెళితే మద్దులపల్లి ఎల్జీ గార్డెన్ లో పున్నం దేవయ్య పుత్రిక రాజ్యలక్ష్మి - శ్రావణ్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశాడు.అలాగే కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్లో మహదేవపూర్ గ్రామానికి చెందిన చిలుముల మహేష్ - హారతి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.తదుపరి కాటారం దుబ్బగుడెంలో కొండ పోచయ్య పుత్రుడు సురేష్ - మల్లేశ్వరి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి,పంతకాని సడువలి,కొండగొర్ల వెంకటస్వామి,జవ్వాజి తిరుపతి,తోంబర్ల వెంకట రమణ,జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్,వంగల రాజేంద్ర చారి,లక్ష్మయ్య, గంట శ్రావణ్,మానం రాజబాపుదుర్గారావు, కొడపర్తి రవి,పైడాకుల మహేందర్,చకినాల ప్రశాంత్,బోడ తిరుపతి,అజ్మీరా దేవ,కొండ తిరుపతి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## సాగుకి సరిపడా యూరియా నిలవలు



**జనగామ నవభూమి ప్రతినిధి :** జిల్లాలో సరిపడా యూరియా నిలవలు ఉన్నాయని వాటిని సద్వినియోగం అయ్యేలా పర్యవేక్షణ జరగాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయదలో జిల్లానుండి మండల స్థాయి వరకు ప్రతీ ఒక్క వ్యవసాయఅధికారులుపిఏసిఎస్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా యూరియా అమ్మకాలపై కలెక్టర్ దిశానిర్దేశం చేసారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో అన్ని ఏజెన్సీలలో కలిపి1788మెట్రిక్ టన్నుల నిల్వలున్నాయని వాటిని మన జిల్లాలో సాగు చేసుకునే రైతులకే అమ్మకం జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు ప్రతీ ఫర్టిలైజర్,పిఏసిఎస్ షాప్ల ముందు యూరియా నిల్వలను తెలిపే బోర్డు తప్పకుండ ఏర్పాటు చేయాలన్నారు.ప్రతీ ఒక్క యూరియా బస్తా అమ్మకానికి సంబందించిన రైతు పూర్తి సమాచారం నమోదు అయ్యేలా చూడాలన్నారు.పాస్ బుక్కు తప్పకుండ పరిశీలించాలని అందులో ఉన్న సాగు భూమికి తగ్గట్టుగానే యూరియాను ఆయొక్క రైతుకు ఇవ్వాలన్నారు ఒక బస్తా కూడా ఎక్కువ ఇవ్వకుండా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నప్పుడు ఎక్కడైనా కొరత సమస్య ఎదురైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు ఫర్టిలైజర్, పిఏసిఎస్,ఆగ్రో,వోడిసి ఎంఎస్, ఎఫ్పివోలో కూడా యూరియా అందుబాటులో ఉంటుందని.. రైతులు అక్కడ కూడా కొనుగోలు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం



**భూపాలపల్లి,ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది.అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ %-%2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది.తమ సమర్థవంతమైన నాయకత్వం,నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్,ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే,నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్,నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లుగా బుధవారం నిర్వాహకులు ప్రకటించారు.ఏఐ రంగంలో రోల్ మోడల్ గా తెలంగాణ..మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు. 'బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు,సురక్షిత మైన డేటా షేరింగ్ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు.'గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణ లోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు.తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025%-%26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించా లనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.ఆర్అండ్ టి, నూతన ఆవిష్కరణలు,అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు. ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్త మయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే ఈ గుర్తింపు:మంత్రి శ్రీధర్ బాబు ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు.యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం.సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది.ఆయన నాయకత్వం లో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చి దిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందు కెళ్తున్నాం.నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి, సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రం లోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 13:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన,ప్రముఖ వ్యాపార వేత్త ఆర్ఆర్ పాన్ షాప్ అధినేత,నంద్యాల నీరజ ఉమాకర్ దంపతుల కూతురు,ప్రత్యుష- శ్రవణ్ ల వివాహం పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో బుధవారం జరగగా,ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్ పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాచర్ల ఎల్లయ్య పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,బానోత్ మహేందర్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు, పాము శ్రీను పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు,లకావత్ వెంకట్ పాలకుర్తి మండల యువజన నాయకులు,కోలా నారాయణ బీఆర్ఎస్ పార్టీ మండలనాయకులు,కందుకూరి రాజేంద్ర చారి మండల నాయకులు,కూటికంటి నరేష్ మండల యువజన నాయకులు,గాదేపాక శ్రీను ఎస్సి సెల్ మండల కోశాధికారి,మామిండ్ల శోభన్ మండల యువజన నాయకులు,ఎడవెల్లి రమేష్ మండల నాయకులు,రాజ్ మహమ్మద్ మండల మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు, బాలికలు ఆధార్ సెంటర్లో ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి



**మహాముత్తారం ఆగస్టు13 నవభూమి:** మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జి. శ్రీజన ఐఏఎస్, కార్యదర్శి -డబ్ల్యూసిడి ఎస్సీ విభాగం కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి సూచనల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమార బాలికలు ఆధార్ సెంటర్లో రెండు రోజులలో ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని మహాముత్తారం మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అంగన్వాడి సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, మరియు అంగన్వాడి టీచర్లు అధికారులు సమన్వయంతో 100% పూర్తి చేయాలని ఆయన కోరారు.

## ఏంఆర్వో కార్యాలయాల్లోసమర యోధులచిత్రాలు నిర్లక్ష్యానికిగురి



**జనగామ నవభూమి ప్రతినిధి:** నర్మెట్ట ఎంఆర్ఓ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు మహానుభావుల చిత్రాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని జెస్కో ఫౌండర్ ఎండీ.దఫ్జిల్ ఆవేదనతో వ్యక్తం. చేస్తున్నారు.నర్మెట్టస్థానికఎంఆర్ఓ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులఫోటోలు గోడలపై గౌరవప్రదంగా ఉంచబడాల్సిన చోట ఉండకుండా ఎక్కడో ఒక మూలాన గదిలో నేలపై పడేసి శిధిలావస్థలో ఉంచిన దృశ్యం దృష్టికి వచ్చిందన్నారు. దుమ్ము, తుప్పు పట్టిన పరికరాల పక్కన, చించబడ్డ కాగితాల మధ్య ఈ మహనీయుల చిత్రాలు ఉండటం చూసి స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.జనగామవిద్యాసామాజిక పౌరసేవాసంస్థ వ్యవస్థాపకుడు మొహమ్మద్ థఫ్జిల్ మాట్లాడుతూ ఒక సంస్థ వ్యవస్థాపకుడిగా మాత్రమే కాదని, ఒక పౌరుడిగా కూడా ఈదృశ్యాన్ని చాలా బాధ పడ్డాననితెలిపారు. ఈమహాను భావులు మన దేశ స్వాతంత్ర్యం కోసం తమప్రాణాలను సైతం అర్పించారని, జైల్లలోకష్టాలు పడి అగ్నికి ఆహుతి అయ్యారన్నారు. అలాంటి వారి ఫోటోలు ఇలా మూలన పడేయడం కేవలం నిర్లక్ష్యం కాదని, మన చరిత్రను,మహానుభావుల విలువలను మర్చిపోవడమేనన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం దగ్గర్లో ఉన్న ఈసమయంలో ఇలాంటి పరిస్థితి సమాజానికి తప్పుగా సందేశం ఇస్తుందని. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈచిత్రాలను గౌరవప్రదమైన స్థలంలో అమర్చాలని గుర్తుకు చేస్తూ ప్రాధేయ పడుతున్నారు



## భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారుకు ఎమ్మెల్యే ఆదేశాలు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 13:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని,నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బుధవారం అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్వనిరెడ్డి అధికారులతో చారవాణిలో మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజక వర్గంలోని లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని,అత్యవసరమైతే తప్పా ప్రజలెవరూ కూడా బయటికి రాకుండా చూడాలని,ఏవైనా అవసరాలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్కు సంప్రదించాలని ప్రజలకు సూచించాలని అధికారులను ఆదేశించారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు షూస్, బ్యాగుల పంపిణీ



**మహాముత్తారం ఆగస్టు13 నవభూమి:** మహాముత్తారం మండలంలోని కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో బుధవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష తెలిపారు. దాదాపు 38 మంది గ్రామీణ నిరుపేద విద్యార్థులకు దాతలు ఉచితంగా షూస్, బ్యాగులు అందించారు. సహాయ సహకారాలు అందించిన దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు..?



**కాటారం,ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని కొన్ని గ్రామ పంచాయతీ లలో ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని,అధికారులు మాత్రం నోటీస్ ల వరకే పరిమితం అవుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ పేర్కొన్నాడు. బుధవారం రోజున శ్రీకాంత్ మండల కేంద్రంలో మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాల పనులు పూర్తిగా అవుతున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని అన్నాడు. రోజురోజుకు పెరుగుతున్న అక్రమ నిర్మాణాల బాధ్యత ఎవరిది అనేది కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందని,అధికారుల నిర్లక్ష్యానికి కారణం ఏంటో తెలువడం లేదని ఆరోపించాడు.భూ కబ్జా దారుల తో అధికారులు కుమ్మక్కు అయ్యారనేది చాలా స్పష్టంగా కనపడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశాడు.భూ కబ్జా దారులు రోజురోజుకు అధికారుల అండ దండలతో చెలరేగి పోతున్నారని ఏ అధికారికి పిర్యాదు చేయాలో అర్థం కావడం లేదని,క్రింది స్థాయి అధికారుల నుండి జిల్లా కలెక్టర్ వరకు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చిన పలితం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాల పై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశాడు.లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున అధికారుల పై ఆందోళనకు దిగుతామని హెచ్చరించాడు.

## వరద పారిందా.. వాగు దాటనీయ్యదు

**మహాముత్తారం ఆగస్టు 12 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని వాగులు వరదలతో ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని కేశవపూర్ పెగడపల్లి గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగు వరద ఉధృతి ఎక్కువ కావడంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. ఇది కాటారం టు మేడారం హైవే రహదారి కావడంతో ప్రయాణికుల రవాణా సౌకర్యానికి ఆటంకం కలగడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. వాగు అవతల 20 గ్రామల ప్రజలు వారి నిత్య అవసరాల కోసం మహాముత్తారం మండల కేంద్రానికి రావాలన్నా ఈ పెద్ద వాగు దాటాల్సిందే. అధిక వర్షాల కారణంగా వరద పారి వాగు దాటనియ్యక లోతట్టు ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



## కుందురు వెంకటేశ్వర రెడ్డిని పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝూన్సి రాజేందర్ రెడ్డి





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 13:** హన్మకొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డీసీసీబీ వైస్ చైర్మన్ కుందురు వెంకటేశ్వర రెడ్డి ఇటీవలే ప్రమాదంలో గాయపడగా, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝూన్సి రాజేందర్ రెడ్డి,కుందూరు వెంటేశ్వర్ రెడ్డిని తన నివాసంలో బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఝూన్సీరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తొర్రురు మండల పట్టణ అధ్యక్షులు, నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక పోతున్నారు



**కాటారం,ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో జరుగు తున్నటువంటి అభివృద్ధిని చూసి మంథని నియోజకవర్గ ప్రతిపక్ష నాయకుడు వారి కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై అలాగే మంత్రి శ్రీధర్ బాబు పై ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేపిస్తున్నాడని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. కాటారం మండలంలో జరుగు తున్నటువంటి అభివృద్ధిని చూసి భవిష్యత్తు లో రాజకీయంగా పుట్టగతులు ఉండవని ఎలాగైనా మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు మీద అవినీతి ఆరోపణలు నిత్యం కొనసాగిస్తున్నారని అన్నారు.గతంలో 10 సంవత్సరాలు మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు మీకు మీ నాయకునికి అభివృద్ధి చేయాలనే ఆలోచన రాకుండా కేవలం అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టి అక్రమంగా వేల లారీ లతో పదుల సంఖ్యలో ఇసుక క్వారీలు ఓపెన్ చేపించి, అధిక లోడుతో రోడ్లను ధ్వంసం చేసి ఈనాడు అదే రోడ్ల దగ్గరికి వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని,ఆనాడు మీరు చేసిన పాపాలను ఒక్కొక్కటిగా మంత్రి శ్రీధర్ బాబు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు.కాటారం జడ్పీ చైర్మన్ అడ్డం పెట్టుకొని కాంట్రాక్ట్ అవతారమెత్తి కరెంటు బుగ్గల కాడ నుంచి చిన్నది పెద్దది అనే తేడా లేకుండా అన్ని కాంట్రాక్టులు మీరే చేసుకుని అభివృద్ధిని మీ ఇంటికే పరిమితం చేసుకొని ప్రజల సొమ్ము తిన్నది మీరు కాదా అని,కేవలం రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే తెల్లారి లేస్తే ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని మంత్రి శ్రీధర్ బాబును బద్నాం చేయాలనే దురుద్దేశంతో సోషల్ మీడియాలో పేపర్లలో కనిపించాలని నోటికి అదుపు లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకొని మేము చేస్తున్నటు వంటి అభివృద్ధిని స్వాగతించి ప్రజలలో మీకున్న కొద్దిపాటి పేరుని కాపాడు కొండని లేకుంటే ప్రజలే మీ పైన తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని పేర్కొన్నారు.

## తప్పిపోయిన 16 ఏళ్ల బాలుడి ఆచూకీ లభ్యం

**జనగామ నవభూమి ప్రతినిధి:** తప్పిపోయిన16ఏళ్ల వయసు కల్గిన బాలుడిని సంప్రదించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఉప్పలయ్య తెలిపారు.జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో సుమారు 16ఏండ్లు వయసు గల బాలుడు కనిపించినందున బాలల సంరక్ష యూనిట్ అధికారులు రక్షించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచనల మేరకు జఫర్గడ్లోని ప్రణ దారాస్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ హోమ్లో ఆశ్రయం కల్పించినట్లు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఉప్పలయ్య తెలిపారు.బాలుడు మానసికంగా ప్రత్యేక అవసరాలు కలిగి ఉన్నట్లు అనుమానం వ్యక్తం అవుతున్నందున బాలుడి కుటుంబం లేదా వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే వెంటనే డయల్ 100 పోలీస్ హెల్ప్ లైన్ లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని కమిటీ తెలియజేసింది

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కాటారం,ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన నంది సంతోష్ అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మరణించగా బుధవారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,మండల బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, నరివేద్ది శ్రీనివాస్,వంగల రాజేంద్ర చారీ,జక్కు శ్రావణ్,ఉప్పు సంతోష్,అజ్మీరా దేవ,గాజుల విక్రమ్,ప్రమోద్,తూటి మనోహర్, కొండపర్తి మురారి,పున్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

